# గురుకులాల్లో 1,794 పోస్టుల భర్తీ

**ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం**

**ప్రిన్సిపల్, అధ్యాపకులతోపాటు ఆర్ట్, మ్యూజిక్, పీఈటీలు కూడా..**

**లైబ్రేరియన్, స్టాఫ్ నర్సులు సైతం భర్తీ.. ఇదివరకటి 758 పోస్టులకు ఇవి అదనం**

## క్యాటగిరీలవారీగా వివరాలు

**103 రెసిడెన్షియల్ స్కూళ్లలో..**

| క్యాటగిరీ | పోస్టులు |
|---|---|
| ప్రిన్సిపల్ | 31 |
| ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ | 721 |
| ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ | 103 |
| ఆర్ట్ టీచర్ | 47 |
| మ్యూజిక్ టీచర్ | 56 |
| లైబ్రేరియన్ | 103 |
| స్టాఫ్ నర్స్ | 103 |
| మొత్తం | 1164 |

**30 రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కాలేజీల్లో..**

| క్యాటగిరీ | పోస్టులు |
|---|---|
| ప్రిన్సిపల్ | 30 |
| లెక్చరర్ | 510 |
| లైబ్రేరియన్ | 30 |
| ఫిజికల్ డైరెక్టర్ | 30 |
| హెల్త్ సూపర్‌వైజర్ | 30 |
| మొత్తం | 630 |

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

గురుకులాల్లో భారీ సంఖ్యలో ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో టీచింగ్, నాన్‌టీచింగ్ క్యాటగిరీల్లో 1,794 పోస్టుల భర్తీకి ఉత్తర్వులు జారీచేసింది. ప్రిన్సిపల్, అధ్యాపక సిబ్బందితోపాటు ఎక్కువ సంఖ్యలోనే ఆర్ట్, మ్యూజిక్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను కూడా నియమించేందుకు చర్యలు చేపట్టింది. వీటితోపాటు లైబ్రేరియన్ పోస్టులను, అలాగే విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు.. టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ ఎస్సీ బాల, బాలికల కోసం ఏర్పాటుచేసిన 103 స్కూళ్లలో 1,164 పోస్టులు, 30 బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల్లో 630 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతించింది. మొత్తం 1,794 ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఇదివరకటి 758 పోస్టులకు ఇవి అదనం. ప్రభుత్వం అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీచేస్తుండటంతో నిరుద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతున్నది.